MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణ దరఖాస్తు కొరకు సంప్రదించండి.

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595



Happy 75th Independence Day

# క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption

తెలంగాణ జిల్లాలు

శుక్రవారం 31-07-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్


# సర్వర్ డౌన్

**సతాయిస్తున్న సర్వర్‌తో క్రయ, విక్రయదారుల పరేషాన్**

**రోజంతా నిరీక్షణతో కట్టంగూర్ తాసీల్దార్ కార్యాలయంలో తప్పని తిప్పలు**



కట్టంగూర్, జూలై 30: కట్టంగూర్ తాసీల్దార్ కార్యాలయంలో సర్వర్ ఇబ్బందులు పెడుతుండటంతో ప్రతి రోజూ ఉదయాన్నే క్రయ విక్రయాల నిమిత్తం చేతిలో భూమి పత్రాలు, వెంట కుటుంబ సభ్యులతో వచ్చే క్రయ, విక్రయదారులు.. సాయంత్రం వరకు కార్యాలయ ప్రాంగణంలోనే వేచి ఉంటూ చివరికి సర్వర్ లేదు..రేపు రండి అనే మాటతో నిరాశగా వెనుదిరిగుతున్నారు. ఈ పరిస్థితి గత కొన్ని రోజులుగా కొనసాగుతుండడంతో భూముల రిజిస్ట్రేషన్ల కోసం వచ్చే జనం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కట్టంగూర్ తాసీల్దార్ కార్యాలయంలో సర్వర్ సమస్య కారణంగా రిజిస్ట్రేషన్ సేవలు పూర్తిగా మందగించాయి. రోజుకు మూడు, నాలుగు రిజిస్ట్రేషన్లు కూడా పూర్తికాని పరిస్థితి

మిగతా 2లో



## ధరణి అక్రమాలపై ఉక్కుపాదం..

# బాధ్యులపై కఠిన చర్యలు!

**- ధరణి మోసాల వెనుక ఉన్న నిజాలు త్వరలోనే బయటపెడతాం : మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**- పేదల భూములు కాజేసిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవు అని ప్రకటన**

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ధరణి పోర్టల్ ద్వారా జరిగిన భూ అక్రమాలను సమూలంగా వెలికితీసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. గురువారం కల్లూరులోని డీఎన్‌పీ ఫంక్షన్ హాల్‌లో గురువారం నిర్వహించిన సత్తుపల్లి క్లస్టర్ ప్రజాదర్బార్‌లో ఆయన పాల్గొని, ప్రజల నుంచి స్వయంగా అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో ధరణి వ్యవస్థను ఆసరాగా చేసుకుని అనేక అక్రమాలు, భూముల మళ్లింపులు, ప్రభుత్వ భూముల అక్రమ బదిలీలు జరిగాయని తెలిపారు. పేదల భూములను ఎలా కాజేశారో సమగ్ర విచారణ ద్వారా ఆధారాలతో సహా త్వరలోనే ప్రజల ముందుకు తెస్తామన్నారు. ఎంతటి వారైనా సరే తప్పు చేసిన వారిని వదిలిపెట్టేది లేదని, కఠినంగా శిక్షిస్తామని స్పష్టం చేశారు. సత్తుపల్లి, కల్లూరు ప్రాంతాల్లో గత 50 ఏళ్లుగా నలుగుతున్న భూ సమస్యలను సమగ్ర భూ రీ-సర్వే ద్వారా పరిష్కరిస్తున్నామని మంత్రి పొంగులేటి తెలిపారు. మరో ఏడాదిన్నర వ్యవధిలో రాష్ట్రవ్యాప్తంగా సర్వే పూర్తి చేసి రైతులకు, భూయజమానులకు శాశ్వత పరిష్కారం అందిస్తామన్నారు. ఈ ప్రజాదర్బార్‌లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్‌రెడ్డి, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# చినుకుపడితే.. చుక్కలే!

**నగరంలో గురువారం పలుచోట్ల మోస్తరు వాన కురిసింది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రాంతంలో 1.85 సెం.మీలు, ఉప్పల్, నాచారంలో 1.33 సెం.మీల వర్షపాతం నమోదైంది. రాగల మరో 48గంటల్లో మోస్తరు నుంచి భారీ వానలు కురిసే అవకాశాలున్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు.**



# 60 శాతం దాటని సర్ డిజిటలీకరణ



స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(సర్) ప్రక్రియ నగరలో మరింత వెనుకబడిపోతున్నది. గడువు సమీస్తున్నా ఇప్పటి వరకు బీఎల్‌వోల వద్దకు ఎన్యుమరేషన్ ఫారాలు 60 శాతం కూడా చేరలేదు. అన్ని జిల్లాల్లో బీఎల్‌వోలు ఇంటింటికీ తిరిగి ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, స్వీకరణ చేపట్టారు. కానీ నగరంలో మాత్రం అందుకు భిన్నంగా పోలింగ్ కేంద్రాలకే ఓటర్లను రప్పించుకుని పంపిణీ చేశారు. వివరాలు నమోదు చేసిన ఫారాలను ఓటర్ల ఇంటికి వెళ్లి తీసుకోకుండా వారినే వచ్చి ఇవ్వాలని చెప్తున్నారు. దీంతో సర్ ప్రక్రియ నగరంలో మరింత మందకొడిగా సాగుతున్నది అధికారులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు బీఎల్‌వోలు పూర్తిస్థాయిలో సర్ ప్రక్రియకే సమయం కేటాయించాలని ఆదేశించారు. అయినా బీఎల్‌వోలు క్షేత్రస్థాయిలో పర్యటించకుండా పోలింగ్ కేంద్రాలకే పరిమితమవుతున్నారు. ఎన్యురేషన్ ఫారాలు ఓటర్లు తీసుకొచ్చి ఇస్తేనే తీసుకుని వివరాలు యాప్‌లో నమోదు చేస్తున్నారు. కానీ వారికి కేటాయించిన బూత్‌లో ఎంత మంది ఓటర్లు ఉన్నారు? వాళ్లంతా ఎన్యుమరేషన్ ఫారాలు తీసుకున్నారా? వాటిని తిరిగి ఎంతమంది ఇచ్చారనే వివరాలను ఏమాత్రం చూసుకోవడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. బీఎల్‌వోల నిర్లక్ష్యం వల్లే మిగతా జిల్లాల కంటే సిటీ వెనుకబడి ఉండటానికి కారణమనే ఆరోపణలు వస్తున్నాయి. ఎన్యుమరేషన్ ఫారాలను ఓటర్ల నుంచి స్వీకరించి ఎప్పటికప్పుడు వాటిని సంబంధిత యాప్‌లో నమోదు చేస్తున్నారు. గ్రామీణ జిల్లాల్లో ఈ ప్రక్రియ 80 శాతానికి పైగా పూర్తయ్యింది. కానీ నగరంలో 55 శాతానికే పరిమితమైంది. ఎన్యుమరేషన్ ఫారాల స్వీకరణ గడువు ఈనెల 25కే ముగిసినా.. చాలా ప్రాంతాల్లో సగానికి పైగా పూర్తికాకపోవడంతో ఆగస్టు 3 వరకు పెంచారు. దీంతో ఆయా జిల్లాల్లో ఫారాల స్వీకరణ, ఓటర్ల వివరాల నమోదు 80 శాతం కంటే ఎక్కువే పూర్తయ్యింది. ఆయా జిల్లాల్లో బీఎల్‌వోలు ప్రతి ఓటరును తమ బాధ్యతగా తీసుకుని వివరాల స్వీకరణ, నమోదును పకడ్బందీగా నిర్వహిస్తున్నారు. కానీ నగరంలో దానికి పూర్తి విరుద్ధంగా బీఎల్‌వోలు వ్యవహరిస్తుండటంతో నాలుగు రోజుల సమయానికి ఇంకా 45 శాతం డిజిటలీకరణ పెండింగ్‌లో ఉంది. ఇదే పరిస్థితి కొనసాగితే గడువు ముగిసే సమయానికి 60 శాతం కూడా పూర్తయ్యే పరిస్థితులు కనిపించడంలేదు.

# సర్వర్ డౌన్

నెలకొంది.రోజులు గడుస్తున్నా, కాళ్లరిగిలా తిరుగుతున్నా రిజిస్ట్రేషన్లు కాక జనం తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే రైతులు, మహిళలు, వృద్ధులు ఉదయం నుంచి సాయంత్రం వరకు నిరీక్షిస్తున్నా పని కాకపోవడంతో ప్రయాణ ఖర్చులు, కూలి నష్టం భరిస్తూ తిరిగి వెళ్లిపోతున్నారు. ఇప్పటికే తేదీలు నిర్ణయించుకుని కొనుగోలు, అమ్మకందారులు కలిసి కార్యాలయానికి వచ్చినా సర్వర్ పని చేయడం లేదని సిబ్బంది చెప్పడంతో ఒప్పందాలు వాయిదా పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో ఎక్కడా లేని సర్వర్ సమస్య ఇక్కడే ఎం దుకు వస్తుందో అర్థం కావడం లేదని రైతులు వాపోతున్నారు. కొన్ని సందర్భాల్లో తాసీల్దార్ పర్యటన కారణంగా మధ్యాహ్నం తర్వాతే కార్యాలయానికి రావడంతో మరింత సమ యం నిరీక్షించాల్సి వస్తోంది. ఒకవేళ సర్వర్ అందుబాటులోకి వచ్చినా సీరియల్ ప్రకారం కాకుండా డబ్బులు ఇచ్చిన వారి రిజిస్ట్రేషన్లను ముందుగా చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నా యి. సర్వర్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించి రిజిస్ట్రేషన్ సేవలు నిరంతరాయంగా అందుబాటులోకి తేవాలని జనం కొరుతున్నారు. ఈ విషయమై తాసీల్దార్ పుష్పలతను వివరణ కోరగా..మా సమస్యలు మాకుంటే ..మీరొచ్చి తలనొప్పి తెప్పిస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.




# పని ఒకరు.. బిల్లు నొక్కేసింది ఇంకొకరు

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ)లో అక్రమాల పుట్ట బద్దలైంది. ప్రజాధనానికి రక్షణగా ఉండాల్సిన ఆర్థిక విభాగమే అక్రమారులకు కొమ్ముకాస్తూ కోట్ల రూపాయల గోల్ మాల్ కు తెరలేపిన ఘటన తీవ్ర సంచలనం సృష్టిస్తున్నది. ఎన్నికల విధుల్లో భాగస్వామ్యమై రెండేళ్లుగా బిల్లులు కోసం ఒకవైపు..మరోవైపు క్షేత్రస్థాయిలో చెమటోడ్చి పని చేసిన కాంట్రాక్టర్‌కు పైసలు చెల్లించకుండా ముప్పు తిప్పలు పెడుతున్న అధికారులు .. రూల్స్ కు విరుద్ధంగా వేరొకరి ఖాతాల్లోకి నిధులు మళ్లించిన వైనం జీహెచ్ఎంసీ వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతోంది ఒకే పనికి రెండుసార్లు (డబుల్ బిల్స్) చెల్లింపులు చేస్తూ ప్రభుత్వ ఖజానాను గుల్ల చేశారు. దాదాపు 90 మంది కాంట్రాక్టర్లకు డబుల్ బిల్లులు చెల్లించడం, రూ.కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని పక్కదారి పట్టించిన తీరు వెలుగులోకి రావడంతో కమిషనర్ కర్ణన్ ఈ భారీ నిధుల మళ్లింపు వ్యవహారంపై తీవ్రంగా స్పందించారు. అక్రమాలపై సమగ్ర వివరాలతో కూడిన విజిలెన్స్ విచారణకు ఆదేశించారు. రంగంలోకి దిగిన విజిలెన్స్ డబుల్ పేమెంట్లు పొందిన కాంట్రాక్టర్లను పిలిచిపించుకుని నగదును రికవరీ చేసే పనిలో ఉన్నారు. దీంతో పాటు నిధుల మళ్లింపులో కీలకమైన చీఫ్ ఫైనాన్షియల్ అడ్వైజర్ శరత్ చంద్ర లాగిన్ కట్ చేశారు. ఈ స్కాంలో ప్రధాన ఆరోపణలు ఎదుర్కొంటున్న కంప్యూటర్ ఆపరేటర్‌తో కలిసి ముసారాంబాగ్ ప్రాంతానికి చెందిన ఓ కాంట్రాక్టర్‌ను విజిలెన్స్ దృష్టి సారించింది. డబుల్ బిల్లులు పొందిన ఫైళ్లను, సిఫారసు లేటర్లు, డిజిటల్ సంతకాల ఐడీలను సీజ్ చేసి లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. డబుల్ బిల్లుల చెల్లింపుల అంశంలో జీహెచ్ఎంసీ ఆర్థిక విభాగం లీలలు ఒక్కొక్కటీగా వెలుగులోకి వస్తున్నాయి. క్లాస్ -5 (ఐదో గ్రేడ్) కాంట్రాటర్‌కు సంబంధించి చెల్లించాల్సిన బిల్లు రూ.19 లక్షలు ఉంటే జీఎస్టీ ఫోర్టల్‌లో 2 శాతం చెల్లించాల్సిన చోట కాంట్రాక్టరు పేరిట 1.20 కోట్లకు జీఎస్టీ బిల్లు జనరేట్ చేశారు. దీంతో సదరు కాంట్రాక్టరుకు మిగతా 16 శాతం జీఎస్టీ కట్టాలంటూ నోటీసులు అందుకోవడం గమనార్హం. మరో కాంట్రాక్టర్‌కు సంబంధించిన ఏసీ బిల్లును మరో ఏజెన్సీ ఖాతాలో క్రెడిట్ చేశారు. బిల్లు రానీ క్ష?ంర టాక్టర్ ఈఆర్పీని ఏకంగా బ్లాక్ చేయడం మరో వింత. ఒక కాంట్రాక్టర్‌కు ఎం.బుక్ ద్వారా రూ. 5,000 రావాలన్నా సంబంధిత హెచ్ఓడీ, ఏఈ, డీఈ ల చుట్టూ తిరుగుతూ సంతకాలు, తనిఖీలు చేయించుకోవాలని నిబంధనలు పెట్టే అధికారులు..అడ్డగోలుగా బిల్లులు మంజూరు చేయడంలో బాధ్యులైన అధికారులపై కఠినంగా వ్యవహరించాలని అడహక్ కాంట్రాక్టర్లు చేస్తున్నారు. ప్రభుత్వ బిల్లులు, డబుల్ పేమెంట్ల వ్యవహారంలో అధికారులు చేసిన తప్పులను తమపై రుద్దాలని చూస్తున్నట్లు కాంట్రాక్టర్ల సంఘం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కాంట్రాక్టర్లు ఎవరూ డబుల్ పేమెంట్ కావాలని అడగలేదని, బిల్లుల పరిశీలనలో అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే ఇలాంటి పొరపాట్లు జరుగుతున్నాయని స్పష్టం చేసిం ది. ఒక కాగితం తకువ ఉన్నా ముందు కు సాగని ఆడిట్ ప్రక్రియలో.. డబుల్ పేమెంట్లు ఎలా జరిగాయో అధికారులే జవాబు చెప్పాలని ప్రశ్నిస్తున్నారు. సొంత తప్పులను కప్పిపుచ్చుకునేందుకు కాంట్రాక్టర్లను బలిపశువులను చేయడం సరికాద ని మండిపడ్డారు. ఈ అంశంపై త్వరలోనే మున్సిపల్ కమిషనర్ కలిసేందుకు సిద్ధమయ్యారు. మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసీ) పరిధిలో అభివృద్ధి పనులు పూర్తి చేసిన కాంట్రాక్టర్లకు పెండింగ్ బిల్లులు విడుదల చేయడంలో జరుగుతున్న జాప్యంపై కాంట్రాక్టర్లు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. జడ్సీ రాధికా గుప్తా తీరును వ్యతిరేకిస్తూ గురువారం అసోసియేషన్ అధ్యక్షుడు భాస్కర్ ఆధ్వర్యంలో ఎంఎంసీ ప్రధాన కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. పలుమార్లు అధికారులను కలిసి వినతులు అందజేసినా సమ స్య పరిషారం కాకపోవడంతో కాంట్రాక్టర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం నిర్వహించి ఈ కార్యక్రమం చేపట్టినట్లు భాస్కర్ పేర్కొన్నారు.



## ఇల్లు కూలిపోయిన బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన శంకర్‌పల్లి మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్

**క్రైమ్ మిర్రర్ -- శంకర్‌పల్లి:**శంకర్‌పల్లి మున్సిపాలిటీ 4వ వార్డులోని బల్కాపూర్‌లో కురిసిన భారీ వర్షాల కారణంగా ఖానాపురం అమృతమ్మ నివాసం కూలిపోయింది. ఈ ఘటన విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్ సంఘటనా స్థలాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ యోగేష్ నాయక్, మున్సిపల్ వైస్ చైర్మన్ శ్వేతా పాండురంగారెడ్డి, స్థానిక కౌన్సిలర్ లలిత మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం ద్వారా ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా, బాధిత కుటుంబానికి వెంటనే ఉపశమనం కలిగించే ఉద్దేశంతో మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్ తన సొంత నిధుల నుంచి రూ.10,000 ఆర్థిక సహాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు.

## ఖప్రాయపల్లి రైతు వేదికలో ప్రత్యామ్నాయ పంటలపైన అవగాహన సదస్సు



**ఆత్మకూరు(ఎం),జూలై30/ క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం ఖప్రాయపల్లి గ్రామంలోని రైతు వేదికలో వరిపంటకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలపైన అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.రైతులు ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో వరి పంటను తగ్గించి అట్టి నీటితో ఆరుతడి పంటలు వేసుకోవాల్సిందిగా సూచించడం జరిగింది. అదేవిధంగా, ఆరుతడి విత్తనాలు అయినా కందులు, జొన్నలు, మినుములు మరియు పెసర్లు అదేవిధంగా గడ్డి జాతి పశుగ్రాస విత్తనాలు ఈ విత్తనమేలనందు పెట్టి రైతులు ఈ విత్తనమేలను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డ్ నెంబర్లు , మహిళాలు , రైతు సోదరులు, వ్యవసాయ విస్తరణ అధికారులు టి.సౌమ్య, కె క్రాంతి కుమార్, వేణు పాల్గొనడం జరిగింది.

# జీసీసీలో మరో కీలక పరిణామం..!!




- కంప్యూటర్ ఆపరేటర్ సేవలకు ముగింపు?
- ఇన్‌చార్జి డీఎం వాణి వివరాల ప్రకారం విధుల నుంచి తప్పించినట్లు సమాచారం
- వరుస ఆరోపణల మధ్య పరిపాలనా చర్యలపై జోరుగా చర్చ
- మరికొందరిపై కూడా చర్యలు ఉంటాయా?

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని గిరిజన సహకార సంస్థ (జీసీసీ)లో గత కొంతకాలంగా చోటుచేసుకుంటున్న పరిణామాలు మరోసారి చర్చనీయాంశంగా మారాయి. అక్రమాల ఆరోపణలు, పరిపాలనా లోపాలపై వరుస ఫిర్యాదులు, గిరిజన సంఘాల ఆందోళనల నేపథ్యంలో తాజాగా కంప్యూటర్ ఆపరేటర్‌ను విధుల నుంచి తొలగించినట్లు సమాచారం వెలుగులోకి వచ్చింది. జీసీసీ ఇన్‌చార్జి డీఎం వాణి వివరాల ప్రకారం కంప్యూటర్ ఆపరేటర్ సేవలను నిలిపివేసినట్లు తెలిసింది. ఈ పరిణామంతో కార్యాలయ వర్గాల్లో చర్చ మొదలైంది. ఇటీవల జీసీసీలో చోటుచేసుకున్న వివాదాలు, పరిపాలనా అంశాల నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నారా? లేక ఇతర పరిపాలనా కారణాలున్నాయా? అనే విషయంపై స్పష్టత రావాల్సి ఉంది. ఇటీవల జీసీసీలో అక్రమ వసూళ్లు, డెలివరీ బాయ్స్‌కు బకాయిల చెల్లింపులు, కార్యాలయ నిర్వహణలో లోపాలపై పలువురు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసిన విషయం తెలిసిందే. ఈ ఫిర్యాదులపై విచారణ జరుగుతున్న తరుణంలో కంప్యూటర్ ఆపరేటర్‌ను తొలగించినట్లు సమాచారం రావడం ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే ఈ చర్యకు సంబంధించిన అధికారిక ఉత్తర్వులు ఇంకా బహిరంగంగా విడుదల కాలేదు. అలాగే కంప్యూటర్ ఆపరేటర్‌ను ఏ కారణాలతో విధుల నుంచి తప్పించారనే విషయంపై సంబంధిత అధికారులు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. జీసీసీలో జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో మరిన్ని పరిపాలనా చర్యలు ఉంటాయా? ఆరోపణలపై సమగ్ర విచారణ చేపడతారా? అనే అంశాలపై ఉద్యోగులు, గిరిజన సంఘాలు, స్థానిక ప్రజల్లో ఆసక్తి నెలకొంది. అధికారికంగా పూర్తి వివరాలు వెలువడిన తర్వాతే అసలు పరిస్థితిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.


క్రైమ్ మిర్రర్

జీసీసీలో అక్రమాలపై రాష్ట్ర గిరిజన సహకార సంస్థకు ఎమ్మార్పీఎస్ ఫిర్యాదు

అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్

డీఎం వాణిని తొలగించి కొత్త మేనేజర్‌ను నియమించాలని విజ్ఞప్తి

డెలివరీ బాయ్స్‌కు బకాయిలు, అక్రమ వసూళ్లపై సమగ్ర విచారణ కోరిన ఎమ్మార్పీఎస్

అవినీతిపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించాలని వెల్లంపల్లి సురేష్ మాదిగ డిమాండ్

# వర్షాల వేళ అప్రమత్తంగా ఉండాలి

**గోడ కూలి గాయపడిన బాధితులకు పరామర్శించిన మంత్రి వివేక్**

**ఇందిరమ్మ ఇల్లు.. నష్టపరిహారం అందిస్తామని హామీ**

**మంచిర్యాల, జూలై 30 (క్రైమ్ మిర్రర్):** భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాలు, గనులు-భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి సూచించారు. వర్షాల కారణంగా ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు.మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వర్ష బాధితులను గురువారం మంత్రి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డీసీపీ ఎ. భాస్కర్ లతో కలిసి పరామర్శించారు. బాధితుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు.కోటపల్లి మండలం ఆలుగాం గ్రామంలో భారీ వర్షాలకు ఇంటి గోడ కూలిన ఘటనలో ఆత్రం లక్ష్మి, ఆత్రం అనిల్ గాయపడినట్లు మంత్రి తెలిపారు. లక్ష్మికి తలకు, అనిల్‌కు చేతికి గాయాలు కావడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని చెప్పారు.బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని, తక్షణ సహాయంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసినట్లు తెలిపారు. నిబంధనల ప్రకారం నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.వర్షాల కారణంగా ప్రమాదకరంగా మారిన ఇళ్లలో నివసిస్తున్న వారిని గుర్తించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రజల రక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు.చెన్నూర్ నియోజకవర్గ పరిధిలోని చెన్నూర్, క్యాతనపల్లి, మందమర్రి మున్సిపల్ కమిషనర్లు వర్షాల పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించినట్లు తెలిపారు.భారీ వర్షాలు కురుస్తున్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి సహాయక చర్యలు కొనసాగిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్, ఆసుపత్రి ఆర్ఎంఓలు భీష్మ, శ్రీధర్, కోటపల్లి తహసీల్దార్ రాఘవేంద్ర తదితర అధికారులు పాల్గొన్నారు.



# వరద ప్రభావిత ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలి:ప్రజల ఆరోగ్యమే తొలి ప్రాధాన్యం

**జిల్లా వైద్యాధికారి నరేందర్ రాథోడ్**

**అత్యవసర సేవల కోసం 24 గంటల కంట్రోల్ రూమ్ ఏర్పాటు**

**హెల్ప్‌లైన్ నంబర్ 9517225456 ప్రారంభం**



**మంచిర్యాల, జులై 30 (క్రైమ్ మిర్రర్):** భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో జిల్లా ప్రజల ఆరోగ్య పరిరక్షణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ వైద్య సేవలు అందించేందుకు 24 గంటల పాటు పనిచేసే ఇన్సిడెంట్ కమాండ్ కంట్రోల్ రూమ్‌తో పాటు ప్రత్యేక హెల్ప్‌లైన్ నంబర్ (9517225456)ను గురువారం తన కార్యాలయంలో ప్రారంభించారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య ఆరోగ్య శాఖ అప్రమత్తంగా పనిచేస్తోందని ఆయన తెలిపారు. బాధిత గ్రామాలు, కాలనీల్లో ప్రత్యేక వైద్య బృందాలను ఏర్పాటు చేసి వైద్య సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. జ్వరాలు, విరేచనాలు, డెంగీ, మలేరియా వంటి వ్యాధులపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందన్నారు.అత్యవసర అవసరాలకు అవసరమైన మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, నీటి శుద్ధి కోసం క్లోరిన్ మాత్రలను సమృద్ధిగా నిల్వ ఉంచినట్లు తెలిపారు. తాగునీటి వనరుల నుంచి నమూనాలు సేకరించి ప్రయోగశాలల్లో పరీక్షలు నిర్వహిస్తున్నామని, దోమల నివారణకు యాంటీ లార్వల్ స్ప్రేయింగ్, ఫాగింగ్, పారిశుద్ధ్య కార్యక్రమాలను ముమ్మరం చేసినట్లు పేర్కొన్నారు.ప్రజలు కాచి చల్లార్చిన నీటినే తాగాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, వరద నీటిలో అనవసరంగా తిరగవద్దని సూచించారు.ఆరోగ్య సంబంధిత అత్యవసర పరిస్థితులు ఎదురైతే వెంటనే హెల్ప్‌లైన్ నంబర్ 9517225456ను సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్, వైద్య ఆరోగ్య శాఖ సంచాలకులు విశ్వేశ్వర్ రెడ్డి, ఎపిడమియాలజిస్ట్ సుమన్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, సీహెచ్‌వో కాకినాడ వెంకటేశ్వర్లు, వైద్య సిబ్బంది నీలిమ, సురేందర్, రవికిరణ్, రాజేష్, వసుమతి తదితరులు పాల్గొన్నారు.

# సనాతన ధర్మాన్ని విశ్వవ్యాప్తం చేసిన ఆదిశంకరాచార్యులు, ఛత్రపతి శివాజీని ప్రతి భారతీయుడు ఆదర్శంగా తీసుకోవాలి

**పురాతన ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తున్న నరేష్ కుమార్ సేవలు అభినందనీయం: అన్నవజ్జుల సూర్యప్రకాశ్ రావు**




**క్రైమ్ మిర్రర్ -- శంకర్‌పల్లి,:** సనాతన ధర్మాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పిన జగద్గురు ఆదిశంకరాచార్యులు, హిందూ ధర్మ రక్షణ కోసం జీవితాన్ని అంకితం చేసిన ఛత్రపతి శివాజీ మహారాజ్‌ను ప్రతి భారతీయుడు ఆదర్శంగా తీసుకోవాలని భాజపా తెలంగాణ ఎండోమెంట్ సెల్ ధార్మిక విభాగం రాష్ట్ర కన్వీనర్ శ్రీ అన్నవజ్జుల సూర్యప్రకాశ్ రావు అన్నారు. వ్యాస పౌర్ణమి (గురు పౌర్ణిమ) సందర్భంగా నవపేట్ మండలం గుబ్బడిపత్యపురంలోని శ్రీ రాధాకృష్ణ ఆలయ క్షేత్రం, శ్రీ కృష్ణగిరి పాదాలగుట్టను ఆయన సందర్శించి ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పురాతన ఆలయాల పరిరక్షణ, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న శంకర్‌పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు, భాజపా ఎండోమెంట్ సెల్ రంగారెడ్డి జిల్లా రూరల్ జాయింట్ కన్వీనర్ ఆర్. నరేష్ కుమార్ (సతీష్ కుమార్) సేవలు అభినందనీయమని కొనియాడారు. నేటి యువత నరేష్ కుమార్‌ను ఆదర్శంగా తీసుకొని తమ గ్రామాల్లోనూ సేవా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు.దరాష్ట్ర కో-కన్వీనర్ నిరంజన్ దేశాయ్ మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో దేశభక్తి, దైవభక్తిని పెంపొందించే కార్యక్రమాలు నిర్వహిస్తున్న నరేష్ కుమార్ సేవలు సంస్థకు గర్వకారణమని అన్నారు. ప్రతి హిందువు ప్రతి శనివారం ఆలయానికి వెళ్లి పూజలు చేయాలని, ఆలయ అభివృద్ధికి సహకరించాలని సూచించారు.రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మణిదీప్, జిల్లా కో-కన్వీనర్ నరసింహారెడ్డి మాట్లాడుతూ శ్రీ కృష్ణగిరి పాదాలగుట్ట ఎంతో మహిమాన్వితమైన క్షేత్రమని, ఇలాంటి ప్రాంతాల అభివృద్ధికి అందరూ తోడ్పడాలని కోరారు. రంగారెడ్డి జిల్లా రూరల్ కన్వీనర్ నర్సింగ్ రావు, జాయింట్ కన్వీనర్ ఆర్. నరేష్ కుమార్ మాట్లాడుతూ పుట్టిన ఊరిని, జన్మనిచ్చిన తల్లిదండ్రులను ఎప్పుడూ మరవొద్దని శ్రీరాముని సందేశాన్ని ప్రతి ఒక్కరూ ఆచరిస్తే ప్రతి గ్రామం రామరాజ్యంగా మారుతుందని అన్నారు. గురు పౌర్ణిమ సందర్భంగా అంతప్పగూడలోని శ్రీ శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున బ్రహ్మానంద ఆశ్రమ పీఠాధిపతి ఏ. నర్సింహా గౌడ్‌ను అన్నవజ్జుల సూర్యప్రకాశ్ రావు శాలువాతో సత్కరించి గురువందనం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రావులపల్లి రామలక్ష్మయ్య, భూపతి రెడ్డి, ముదిరాజ్ జంగయ్య, ఆర్. రాజు, రాములు గౌడ్, వేణేంద్ర చారి, కార్తీక్, పోచయ్య తదితరులను రాష్ట్ర కమిటీ సభ్యులు శాలువాలతో సన్మానించారు. అలాగే రాష్ట్ర జాయింట్ కన్వీనర్ ఎస్. విజయశ్రీ చౌదరి ఆలయ అభివృద్ధికి రూ.5,000, విజయేందర్ సింగ్ రూ.10,000 విరాళంగా అందజేశారు. అనంతరం రాష్ట్ర కన్వీనర్ అన్నవజ్జుల సూర్యప్రకాశ్ రావు, నిరంజన్ దేశాయ్, విజయశ్రీ చౌదరి, అండెం నర్సిరెడ్డి, ముత్యాల అనిల్ కుమార్, హనుమకొండ శైలజ, శంకర్ చారి, ఎన్. రమేష్, డి. భాస్కర్ గౌడ్, కొంగూరి కిరణ్, వైభవ్, నర్సింహారెడ్డి తదితర రాష్ట్ర, జిల్లా నాయకులను నరేష్ కుమార్ శాలువాలతో సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమం అనంతరం భక్తులందరికీ అన్నప్రసాదం పంపిణీ చేశారు. పచ్చని పంట పొలాలు, చల్లని చిరుజల్లులు, ఆహ్లాదకరమైన పల్లె వాతావరణం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.



## వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఉప్పల వెంకటేష్



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలు, రైతులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వాతావరణం పూర్తిగా మబ్బులతో కమ్ముకుని వర్షాల తీవ్రత అధికంగా ఉన్నందున అత్యవసర పరిస్థితులు మినహా ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావద్దని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల్లో నివసించే వారు, పాత ఇళ్లలో నివసిస్తున్న కుటుంబాలు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇళ్లు ప్రమాదకర స్థితిలో ఉంటే వెంటనే సురక్షిత ప్రాంతాలకు లేదా బంధువుల ఇళ్లకు వెళ్లాలని తెలిపారు. విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు, తెగిపోయిన విద్యుత్ తీగలకు దూరంగా ఉండాలని, చిన్నారుల విషయంలో తల్లిదండ్రులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రైతులు కూడా వ్యవసాయ పనుల నిమిత్తం పొలాలకు వెళ్లే ముందు పరిస్థితులను అంచనా వేసుకుని జాగ్రత్తలు పాటించాలని కోరారు. భారీ వర్షాల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు అధికారులు వెంటనే సహాయక చర్యలు అందించి, ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షించాలని ఉప్పల వెంకటేష్ ప్రభుత్వ అధికారులను కోరారు. ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణే అందరి ప్రథమ బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.

## బోనాల వేళ ఖానాపూర్ ప్రధాన రహదారికి తక్షణ మరమ్మతులు చేపట్టాలి

**ఉప కమిషనర్‌కు బీఆర్ఎస్ నాయకుల వినతి**



**గండిపేట్,(క్రైమ్ మిర్రర్):** నార్సింగి సర్కిల్ పరిధి ఖానాపూర్ గ్రామంలోని ప్రధాన రహదారి పూర్తిగా గుంతలమయంగా మారడంతో వాహనదారులు, ప్రయాణికులు, గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతూ గురువారం మున్సిపల్ ఉప కమిషనర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఖానాపూర్ ప్రధాన రహదారిపై భారీ గుంతలు ఏర్పడటంతో ద్విచక్రవాహనదారులు, ఆటో ప్రయాణికులు, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు,ఉద్యోగులు ప్రతిరోజూ ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.చిన్నపాటి వర్షం కురిసినా గుంతల్లో నీరు నిలిచి వాటి లోతు కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉందని పేర్కొన్నారు.ఇప్పటికే పలువురు వాహనదారులు ప్రమాదాలకు గురైనట్లు తెలిపారు. ప్రస్తుతం బోనాల పండుగ సమీపిస్తున్నందున గ్రామానికి పెద్దఎత్తున భక్తులు,ప్రజలు వచ్చే అవకాశం ఉందని,ఈ సమయంలో రహదారి దుస్థితి కారణంగా ప్రమాదాలు జరిగితే తీవ్ర ఇబ్బందులు తలెత్తే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు.కనీసం తాత్కాలిక మరమ్మతులైనా వెంటనే చేపట్టి ప్రజలకు సురక్షితమైన ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరారు. వినతిపై స్పందించిన మున్సిపల్ ఉప కమిషనర్ సమస్యను అత్యవసరంగా పరిశీలించి సంబంధిత అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పెద్దపులి కిషన్,డప్పు రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా ప్రత్యేక సవరణకు ప్రజలు సహకరించాలి

### మణికొండ, నెక్నంపూర్‌లో ప్రత్యేక సహాయ శిబిరాలు



**గండిపేట్, (క్రైమ్ మిర్రర్):** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సవరణ, డిజిటలీకరణ ప్రక్రియకు ప్రజలు సహకరించాలని స్థానిక నాయకులు పిలుపునిచ్చారు. ఈ ప్రక్రియ ఆగస్టు 3తో ముగియనున్న నేపథ్యంలో గురువారం మణికొండ, నెక్నంపూర్ డివిజన్‌లలో ప్రత్యేక సహాయ శిబిరాలు నిర్వహించి ఓటర్లకు అవసరమైన సేవలు అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు అని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటు హక్కును కోల్పోకుండా ప్రతి ఒక్కరూ తమ వివరాలను సరిచూసుకుని డిజిటలీకరణ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు. పంచవటి కాలనీ గ్రంథాలయంలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు, షిర్డీ సాయినగర్‌లోని శ్రీ చైతన్య కాలనీలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, తిరిగి సాయంత్రం 4 గంటల నుంచి 7 గంటల వరకు ప్రత్యేక సహాయ శిబిరాలు నిర్వహించారు. శిబిరాలకు వచ్చిన ఓటర్లకు ఓటరు జాబితాలోని వివరాలను పరిశీలించి అవసరమైన సవరణలు, నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించారు. అలాగే 2002 సంవత్సరం ఓటరు జాబితాలో తమ పేరు లేదా కుటుంబ సభ్యుల వివరాలను గుర్తించి, నమోదు దరఖాస్తు పత్రాలను పూరించడం, వివరాల అనుసంధానం చేయడం వంటి ప్రక్రియలో పూర్తిస్థాయిలో సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి స్థానిక నాయకులు అందే లక్ష్మణ్ రావు, సుమనళిని, సంగం శ్రీకాంత్, జయరాం, తిరుపతి తదితరులు పాల్గొని ఓటర్లకు అవసరమైన సహాయ సహకారాలు అందించారు.

## మోరిపిరాల గ్రామ ప్రజల ఆర్థిక చేయూత

**ఆత్మకూరు(ఎం),జూలై30/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మోర్పిరాల గ్రామం బాల్య మిత్రుడు సుదగాని కుమార్ సతీమణి మహేశ్వరి గతవారం ఆకలంగా మరణించడం జరిగింది. మృతురాలు కుటుంబానికి ఆసరాగా ఉండేందుకు మోర్పిరాల గ్రామ ప్రజల సహకారంతో కొంత మొత్తంగా డబ్బులు జమ చేయడం జరిగింది. అందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృత్తజ్ఞతలు తెలియజేస్తూ , గురువారం రోజు ఆ కుటుంబానికి దైర్యం చెపుతూ జమ చేసిన డబ్బులను ఆ కుటుంబానికి ఇవ్వడం జరిగింది . ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మొదుగుగుంట సర్పంచ్ సోలిపురం ఎల్లారెడ్డి,మోర్పిరాల మాజీ సర్పంచ్ పంజాల స్వామి, ముద్దసాని లక్ష్మినారాయణ, ముద్దసాని శ్రీనివాస్,నోముల మల్లేశం, ఇంద్రపల్లి మహేష్, ముప్పిడి స్వామి,తదితరులు పాల్గొన్నారు.




# ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకుని జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలి

### ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఐక్యత ఫౌండేషన్, టాస్క్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ డ్రైవ్ ఇంటర్వ్యూ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి పోటీ ప్రపంచంలో ఉద్యోగ అవకాశాలు విస్తృతంగా ఉన్నప్పటికీ వాటిని అందిపుచ్చుకోవడానికి యువత నైపుణ్యాలను పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విద్యతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్, సాంకేతిక పరిజ్ఞానం, వ్యక్తిత్వ వికాసంపై దృష్టి సారిస్తే మంచి ఉద్యోగాలను సాధించడం సులభమవుతుందని పేర్కొన్నారు. ప్రతి యువకుడు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతూ లభించే ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నిరుద్యోగ సమస్యను తగ్గించి యువతకు ఉపాధి కల్పించడం, వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడం, సమాజాభివృద్ధికి తోడ్పడడం లక్ష్యంగా ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇలాంటి జాబ్ డ్రైవ్‌లు నిరంతరం నిర్వహిస్తామని తెలిపారు. "యువతకు ఉద్యోగం -- కుటుంబానికి భరోసా -- సమాజానికి అభివృద్ధి" అనే నినాదంతో నిర్వహించిన



ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మండలం నుండి 7 మంది, ఆమనగల్ మండలం నుండి 4 మంది, తలకొండపల్లి మండలం నుండి 5 మంది, కడ్తాల్ మండలం నుండి 5 మంది చొప్పున మొత్తం 21 మంది నిరుద్యోగ యువత ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. కంపెనీ ప్రతినిధులు వీర, శ్రీనివాస్ అభ్యర్థుల అర్హతలు, నైపుణ్యాలను పరిశీలించి ఇంటర్వ్యూలు నిర్వహించారు. కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు, కంపెనీ ప్రతినిధులు, వివిధ మండలాల నుండి వచ్చిన నిరుద్యోగ యువత పాల్గొన్నారు. యువతకు మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించేందుకు భవిష్యత్తులో కూడా వివిధ రంగాలకు చెందిన ప్రముఖ సంస్థలతో కలిసి ఇలాంటి ఉద్యోగ మేళాలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# వరద ఉధృతికి దెబ్బతిన్న సర్వీస్ రోడ్డు.. పరిశీలించిన మంత్రి వివేక్ వెంకటస్వామి

### శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తామని మంత్రి హామీ

**రామకృష్ణాపూర్ జులై 30 (క్రైమ్ మిర్రర్):** ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని జాతీయ రహదారి--363ను ఆనుకుని ఉన్న దుబ్బపల్లి--జీఆర్ఎం టౌన్‌షిప్ సర్వీస్ రోడ్డు గురువారం వరద ఉధృతికి దెబ్బతింది. రామకృష్ణాపూర్ వైపు నుంచి భారీగా వచ్చిన వరద నీటి ప్రవాహంతో రోడ్డులో కొంత భాగం కొట్టుకుపోవడంతో వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. దీంతో స్థానికులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సమాచారం అందుకున్న రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి గురువారం ఘటనాస్థలికి చేరుకుని దెబ్బతిన్న సర్వీస్ రోడ్డును పరిశీలించారు. వరద ప్రభావాన్ని అధికారులతో కలిసి సమీక్షించిన మంత్రి, స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గతంలోనే ఈ సమస్యపై జాతీయ రహదారుల ప్రాజెక్టు డైరెక్టర్‌కు లేఖ రాసినప్పటికీ పనులు చేపట్టకపోవడంతోనే ప్రస్తుతం ఈ పరిస్థితి నెలకొందని స్థానికులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా దెబ్బతిన్న సర్వీస్ రోడ్డును అత్యవసరంగా పునరుద్ధరించాలని అధికారులను ఆదేశించారు. భవిష్యత్తులో వరద నీటి ప్రవాహానికి ఆటంకం లేకుండా బాక్స్ కల్వర్ట్ నిర్మాణం చేపట్టడంతో పాటు



రహదారిపై తగిన లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం అవసరమైతే కేంద్ర రహదారుల శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి, జాతీయ రహదారుల అధికారులతో సమన్వయం చేసి అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. మంత్రి వెంట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వోడ్నాల శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు పల్లె రాజు, కౌన్సిలర్లు గుర్రం శ్రీనివాస్, భీమ మల్లేష్, కూతురు ప్రభాకర్, మాజీ కౌన్సిలర్ పొలం సత్యం, మాజీ జడ్పీటీసీ యాకుబ్ అలీ, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి చందనగిరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఏల్పుల సత్యనారాయణ, నాయకులు ఆలేటి వెంకటేష్, గుర్రం అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సుభాష్‌నగర్‌లో ఎస్ ఐ ఆర్ కార్యక్రమాన్ని పరిశీలించిన ఆర్‌డీఓ

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** కల్వకుర్తి పట్టణంలోని సుభాష్‌నగర్‌లో నిర్వహిస్తున్న ఎస్‌ఐఆర్ కార్యక్రమాన్ని నేడు గురువారం ఆర్‌డీఓ జనార్ధన్ రెడ్డి, జిల్లా బృందం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ నిర్వహిస్తున్న సర్వే ప్రక్రియ, నమోదవుతున్న వివరాలు, డిజిటలైజేషన్ పనుల పురోగతి, ఫీల్డ్ సిబ్బంది పనితీరును అధికారులు నిశితంగా పరిశీలించారు. సర్వేలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలను కచ్చితంగా నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. ప్రజలకు ప్రభుత్వ మార్గదర్శకాలపై అవగాహన కల్పిస్తూ, పారదర్శకంగా, వేగవంతంగా కార్యక్రమాన్ని పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. ప్రజలు కూడా సర్వే సిబ్బందికి పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ తనిఖీ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సూపర్వైజర్లు, బీఎల్‌వోలు, బిఎల్ఎ లు సర్వే సిబ్బంది అలివేలు, రెహానా, సువర్ణ, చంద్రశేఖర్, చంద్రయ్య పాల్గొన్నారు.



# ప్రత్యామ్నాయ పంటల సాగుతో నష్టాలను నివారించండి

**రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లాలి**

**ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయండి**


**ప్రభుత్వ నిధుల వినియోగంలో పూర్తి పారదర్శకత పాటించాలి**

**జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్**



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** నాగర్‌కర్నూల్ జిల్లాలో నెలకొంటున్న ప్రస్తుత వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు అధిక నీటి అవసరం ఉన్న వరి పంట సాగు చేయకుండా ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ రైతులకు సూచించారు. వాతావరణ శాఖ హెచ్చరికలను ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయవద్దని, గ్రామస్థాయిలో ప్రతి రైతుకు ఈ విషయంపై స్పష్టమైన అవగాహన కల్పించాలని, వర్షాభావ పరిస్థితుల్లో వరి సాగు చేస్తే రైతులు తీవ్ర ఆర్థిక నష్టాలను చవిచూడాల్సి వస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గురువారం నాగర్‌కర్నూల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల స్థాయి సర్వసభ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్, వ్యవసాయం, గ్రామాభివృద్ధి, తాగునీరు, ఇందిరమ్మ ఇళ్లు, పంచాయతీల ఆర్థిక నిర్వహణ, భూగర్భ జలాల సంరక్షణ, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సంబంధిత శాఖల అధికారులు శాఖల వారీగా చేపట్టాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. ఈ మండల స్థాయి సర్వసర సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ......, జిల్లాలో సాధారణ వర్షపాతం నమోదుకాకపోవడంతో పాటు రానున్న రోజుల్లో కూడా వర్షాభావ పరిస్థితులు కొనసాగే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించిందన్నారు. ఈ పరిస్థితుల్లో రైతులు సంప్రదాయంగా సాగు చేసే వరి పంటకు బదులుగా తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని కలెక్టర్ సూచించారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు గ్రామాల వారీగా రైతులతో సమావేశాలు నిర్వహించి పంటల ఎంపిక, సాగు విధానాలు, ప్రభుత్వ ప్రోత్సాహకాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని ఆదేశించారు. ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసే రైతులకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, సబ్సిడీలు, సాంకేతిక సహాయం, విత్తనాల పంపిణీ వంటి అంశాలను విస్తృతంగా ప్రచారం చేయాలని కలెక్టర్ తెలిపారు. రైతులు సమయానికి సరైన నిర్ణయం తీసుకుంటే నష్టాలను నివారించడంతో పాటు ఆదాయాన్ని కూడా పెంచుకునే అవకాశం ఉంటుందని, జిల్లాలోని ప్రాజెక్టుల్లో ఇంకా ఆశించిన స్థాయిలో నీటి నిల్వలు లేవని, శ్రీశైలం జలాశయానికి కూడా పూర్తిస్థాయిలో నీటి ప్రవాహం ఆశించిన స్థాయిలో జరగడం లేదని కలెక్టర్ వివరించారు. నీటి లభ్యత పరిమితంగా ఉన్నందున భవిష్యత్ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని సాగు ప్రణాళికలు రూపొందించుకోవాలని రైతులకు తెలియజేయాలని సూచించారు. గ్రామ సభలు, రైతు సమావేశాలు, అవగాహన కార్యక్రమాల ద్వారా ఈ విషయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కలెక్టర్ సర్పంచులు, అధికారులకు సూచించారు. కూరగాయల సాగు, పప్పుధాన్యాలు, నూనెగింజల పంటలు, ఇతర స్వల్పకాలిక పంటలను ప్రోత్సహించాలని, ఇవి తక్కువ నీటితో మంచి దిగుబడులు ఇచ్చే అవకాశం ఉందని వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న జలసిరి కార్యక్రమం ద్వారా నీటి సంరక్షణ, సమర్థ వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని చెప్పారు. భూగర్భ జలాలను విచక్షణారహితంగా వినియోగిస్తే భవిష్యత్తులో తాగునీటి సమస్యలు మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉందని కలెక్టర్ హెచ్చరించారు. అందువల్ల భూగర్భ జలాలపై ఆధారపడి అధిక నీటి అవసరం ఉన్న వరి సాగును పూర్తిగా నివారించాలని సూచించారు. ప్రతి నీటి బొట్టును పొదుపుగా వినియోగించడమే ప్రస్తుతం అత్యవసరమని అన్నారు. వర్షపు నీటిని ఒడిసిపట్టే చెక్‌డ్యాంలు, ఇంకుడు గుంతలు, రీచార్జ్ నిర్మాణాలు, ఇతర నీటి సంరక్షణ పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ నిర్మాణాల వల్ల కలిగే ప్రయోజనాలను గ్రామస్థాయిలో రైతులకు వివరించాలని, అవసరమైతే మత్స్యశాఖతో సమన్వయం చేసుకుని నీటి వనరుల అభివృద్ధికి చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామ పంచాయతీల్లో ఆర్థిక క్రమశిక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ స్పష్టం చేశారు. గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తే గ్రామాల్లోని తాగునీరు, పారిశుధ్యం, వీధి దీపాలు, అంతర్గత రహదారులు, డ్రైనేజీ, ఇతర మౌలిక సదుపాయాలకు సంబంధించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించవచ్చని తెలిపారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వెంటనే స్పందించే విధంగా గ్రామ పాలన ఉండాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో వనపట్ల గ్రామం జిల్లాలో ఆదర్శంగా నిలవడం అభినందనీయమని, ఆ గ్రామ సర్పంచ్‌ను ప్రత్యేకంగా అభినందిస్తూ, అదే స్ఫూర్తితో ఇతర గ్రామాల్లో కూడా నిర్మాణాలను వేగవంతం చేయాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో స్వయం సహాయక సంఘాల ద్వారా అవసరమైన ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. త్వరలో ప్రారంభం కానున్న రెండో దశ ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన అర్హుల వివరాలను ముందుగానే సిద్ధం చేయాలని, మొదటి దశలో అవకాశం కోల్పోయిన అర్హులందరికీ రెండో దశలో న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామాల అభివృద్ధి కోసం అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థాయిలో పనిచేసే సిబ్బంది అందరూ సమన్వయంతో పనిచేయాలని, గ్రామ సమస్యలకు తాత్కాలిక పరిష్కారాలు కాకుండా శాశ్వత పరిష్కారాలు చూపే దిశగా చర్యలు తీసుకోవాలని, గ్రామాల్లో ఆరోగ్యం విద్య ఉపాధి వంటి అంశాలపై సర్పంచులు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ మండల స్థాయి సర్వసభ సమావేశంలో నాగర్‌కర్నూల్ ఆర్డీఓ అర్చన, ఎంపీడీవో చెన్నమ్మ, ఎంఈఓ కురుమయ్య, వ్యవసాయ, ఉద్యానవన, పంచాయతీరాజ్ శాఖల అధికారులు, గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఆసిఫ్ అలీకి శుభాకాంక్షలు తెలిపిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యుడిగా నూతనంగా నియమితులైన ఆసిఫ్ అలీని తెలంగాణ రాష్ట్ర టాస్క్ సి.ఓ.ఓ, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా కలుసుకుని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఆసిఫ్ అలీ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యుడిగా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వర్తించి ప్రజలకు, స్థానిక సంస్థలకు విశేష సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఆయనకు లభించిన ఈ బాధ్యత రాష్ట్ర అభివృద్ధికి దోహదపడాలని అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు గుజ్జుల మహేష్ ఉన్నారు.

## మూసీ నదిలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం





**క్రైమ్ మిర్రర్, ఎల్బీనగర్, జూలై 30:** రాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మూసీ నదిలో ఓ గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన చైతన్యపురి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. చైతన్యపురి ఇన్స్పెక్టర్ సైదులు తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం ఉదయం సుమారు 7:40 గంటలకు ఇందిరానగర్, చైతన్యపురి సమీపంలోని మూసీ నదిలో ఓ మృతదేహం నీటిలో తేలుతూ కనిపిస్తున్నట్లు సమాచారం అందింది. వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు స్థానికుల సహకారంతో మృతదేహాన్ని నది నుంచి బయటకు తీశారు. మృతుడు సుమారు 40 నుంచి 50 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన వ్యక్తిగా పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. అతని ఎడమ చేతిపై "ఆర్ ఎం " అనే పచ్చబొట్టు ఉండగా, గుండ్రటి ముఖం, చామన చాయ కలిగి ఉన్నట్లు తెలిపారు. మృతుడు నలుపు రంగు లుంగీ ధరించి ఉన్నాడు. మృతుడి వివరాలు తెలిసిన వారు లేదా అతనిని గుర్తించగలిగిన వారు చైతన్యపురి పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## ఆత్మకూరు(ఎం)మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ను నియమించాలి

**సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం**



**ఆత్మకూరు (ఎం), జూలై30/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) పిహెచ్సికి పర్మనెంట్ డాక్టరును నియమించాలి. భవనం వర్షం వస్తే కురవడం వల్ల కొత్త భవనం నిర్మించి,30 పడకల ఆసుపత్రిగా మార్చాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వేముల బిక్షం డిమాండ్ చేశారు. గురువారం రోజున సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆత్మకూరు(ఎం)మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని పరిశీలించి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ పిహెచ్సికి ప్రతిరోజు దాదాపు 50నుండి 100 మంది పేషెంట్లు వస్తున్నారని, రెగ్యులర్ డాక్టర్ ఇద్దరూ స్టాఫ్ నర్సులు లేకపోవడంతో ప్రతిరోజు రోగులు అనేక ఇబ్బంది పడుతున్నారు. ముగ్గురు రెగ్యులర్ స్టాఫ్ నర్సులకు గాను ఒకే స్టాఫ్ నర్స్ ఉండడంతో రోగులు సిబ్బంది లేకపోవడంతో అత్యవసర సమయంలో క్రిమిసంహారక మందు తాగిన, యాక్సిడెంట్, పాము,తేలు కాటుకు గురైన వారికి ప్రథమ చికిత్స అందక అనేక ఇబ్బంది పడుతున్నారు. గ్రామాలలో ఎఎన్ఎం పోస్టులు కూడ కాళీగా ఉన్నాయని వాటిని వెంటనే భర్తీ చెయ్యాలని కోరారు. దాదాపు సంవత్సరాల క్రితం నిర్మించిన భవనం స్లాప్ కింద పెచ్చులు ఊడిపోతున్నాయి ఆరోగ్యకేంద్రానికి వచ్చే ప్రజల తాగునీటీ కోసం వాటర్ ప్లాంటును వెంటనే ప్రారంభించాలని కోరారు. ఇప్పటికైన స్థానిక ఎమ్మెల్యే చొరవచూపి, వర్షం వస్తే భవనం కురవడం ఉన్న పిహెచ్సికి కొత్త భవనం నిర్మించి, డాక్టర్ను పర్మినెంట్గా నియమించాలని, ఇద్దరిని స్టాఫ్ నర్స్ లను నియమించాలని, 24 గంటలు వైద్యం అందుబాటులో ఉండాలని,నీటి కొరత లేకుండా చూడాలని అన్నారు .ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల సీనియర్ నాయకులు రచ్చ గోవర్ధన్, టౌన్ కార్యదర్శి రాచమల్ల సత్తయ్య, మండల కమిటీ సభ్యులు తుమ్మల సత్యనారాయణ రెడ్డి, మల్లెల శ్రీశైలం వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



# వర్షాల వేళ అప్రమత్తమే రక్షణ

**సెల్లార్లలోని విద్యుత్ మీటర్లను పై అంతస్తులకు మార్చాలి: కమిషనర్ మురళీకృష్ణ**

**శిథిల గృహాల వాసులను పునరావాస కేంద్రానికి తరలిస్తాం.. 24 గంటల కంట్రోల్ రూం ఏర్పాటు**

**రామకృష్ణాపూర్, జూలై 30 (క్రైమ్ మిర్రర్):** వర్షాకాలం నేపథ్యంలో క్యాతన్‌పల్లి పురపాలక సంఘ పరిధిలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ గురువారం ఒక ప్రకటనలో సూచించారు. భారీ వర్షాల వల్ల ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.అపార్ట్‌మెంట్లు, వాణిజ్య భవనాలు, సెల్లార్లు ఉన్న భవనాల యజమానులు సెల్లార్లలో ఏర్పాటు చేసిన విద్యుత్ మీటర్లు, వైరింగ్‌ను వెంటనే గ్రౌండ్ ఫ్లోర్, మొదటి అంతస్తుకు మార్చుకోవాలని కమిషనర్ సూచించారు. సెల్లార్లలో నీరు చేరిన వెంటనే బయటకు పంపేందుకు వాటర్ మోటార్లను సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు.శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసించే వారు వెంటనే సురక్షిత ప్రాంతాలకు లేదా బంధువుల ఇళ్లకు వెళ్లాలని సూచించారు. అవసరమైతే పురపాలక కార్యాలయానికి సమాచారం అందించాలని, సమాచారం అందిన బాధితులను రామకృష్ణాపూర్‌లోని ఠాగూర్ స్టేడియంలోని యోగా హాల్‌లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి తరలించి అవసరమైన వసతులు కల్పిస్తామని కమిషనర్ మురళీకృష్ణ తెలిపారు.భారీ వర్షాల సమయంలో అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దని, చెట్లు, విద్యుత్ స్తంభాలు, తెగిపోయిన విద్యుత్ తీగల సమీపంలో ఉండరాదని హెచ్చరించారు. మాంసం, చికెన్, చేపల దుకాణాల యజమానులు పరిశుభ్రత పాటించాలని, విక్రయించే ఆహార పదార్థాలపై ఈగలు, దోమలు వాలకుండా దోమతెరలు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతిరోజూ ఫినాయిల్, డెటాల్‌తో దుకాణాలను శుభ్రపరచాలని పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై తెలంగాణ మున్సిపల్ చట్టం--2019 ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.వర్షాకాలంలో ప్రజల సౌకర్యార్థం పురపాలక కార్యాలయంలో 24 గంటల కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు కమిషనర్ మురళీకృష్ణ తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో సానిటరీ ఇన్‌స్పెక్టర్ ఆర్. సునీల్ కుమార్ (9032189923), ఇన్‌చార్జ్ సానిటరీ జవాన్ ఇ. శ్రీనివాస్ (8096672215), ఎ. శ్యామ్ (7386561327)లను సంప్రదించాలని సూచించారు. ప్రజల భద్రతే ప్రథమ ప్రాధాన్యమని, వర్షాకాలంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి అధికారులకు సహకరించాలని కమిషనర్ మురళీకృష్ణ విజ్ఞప్తి చేశారు.

# కల్వకుర్తి అభివృద్ధికి రూ.1,700 కోట్ల నిధులు తీసుకొచ్చాం..!

**విడతల వారీగా గ్రామాల సమస్యల పరిష్కారం**

**ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** కల్వకుర్తి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి ఇప్పటికే రూ.1,700 కోట్లకు పైగా నిధులు తీసుకొచ్చామని, గ్రామాల అభివృద్ధిని విడతల వారీగా చేపట్టి ప్రతి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సీతారావమ్మ అధ్యక్షతన నిర్వహించిన మండల సమీక్ష సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి వివిధ శాఖల పనితీరు, గ్రామాల అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి భారీగా నిధులు మంజూరు చేయించామని తెలిపారు. ఈ నిధులతో గ్రామాల్లో సిమెంట్ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, విద్యుత్ స్తంభాల ఏర్పాటు, విద్యుత్ సమస్యల పరిష్కారం, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, వైద్య సదుపాయాల మెరుగుదల వంటి మౌలిక వసతుల అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని




పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హులైన లబ్ధిదారునికి చేరేలా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజల సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. గ్రామాల అభివృద్ధిలో ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలు కూడా ప్రభుత్వానికి సహకరించి తమ గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మండల ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొని మండల అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు.

# చినుకు పడితే చాలు.. గుంతల మయంగా మారుతున్న మధుబన్ కాలనీ -- శ్రీరామ్ కాలనీ ప్రధాన రహదారి

**ట్రాఫిక్ సమస్యలు.. చెత్త కుప్పలు..**

**దుర్వాసనతో నరకయాతన అనుభవిస్తున్న స్థానికులు -- వెంటనే శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజల విజ్ఞప్తి**

**గండిపేట్,(క్రైమ్ మిర్రర్):** రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని మధుబన్ కాలనీ నుండి శ్రీరామ్ కాలనీకి వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా దెబ్బతిని ప్రజలకు తీవ్ర ఇబ్బందులను కలిగిస్తోంది. వేలాది మంది ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు ప్రతిరోజూ వినియోగించే ఈ కీలక రహదారి ప్రస్తుతం గుంతలతో నిండిపోయి ప్రమాదాలకు నిలయంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొద్దిపాటి వర్షం కురిసినా రహదారిపై పెద్ద పెద్ద గుంతల్లో నీరు నిలిచిపోవడంతో రోడ్డు మొత్తం చెరువును తలపించే పరిస్థితి నెలకొంటోందని స్థానికులు చెబుతున్నారు. నీటితో నిండిన గుంతలు కనిపించక ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి కిందపడుతున్న ఘటనలు తరచూ చోటుచేసుకుంటున్నాయని, చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలు అత్యంత జాగ్రత్తగా ప్రయాణించాల్సి వస్తోందని తెలిపారు. వర్షం అనంతరం రహదారిపై బురద పేరుకుపోవడంతో నడిచి వెళ్లడమే కష్టసాధ్యంగా మారిందని వాపోతున్నారు. ఈ రహదారి మధుబన్ కాలనీ, శ్రీరామ్ కాలనీతో పాటు పరిసర కాలనీల ప్రజలకు ప్రధాన రాకపోకల మార్గం కావడంతో ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం భారీగా ట్రాఫిక్ రద్దీ నెలకొంటోంది. ముఖ్యంగా పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగాలకు వెళ్లే ఉద్యోగులు, అత్యవసర సేవల కోసం ప్రయాణించే ప్రజలు గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకుని తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు తెలిపారు. సమయానికి పాఠశాలలు, కార్యాలయాలకు చేరుకోలేకపోవడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు రహదారి పక్కనే చెత్తను విచ్చలవిడిగా పడేస్తుండటంతో ఆ ప్రాంతం చెత్తకుప్పలను తలపిస్తోంది. వర్షపు నీరు, మురుగునీరు చెత్తతో కలిసి నిల్వ ఉండటంతో దుర్వాసన వెదజల్లుతోంది. దీంతో ఆ మార్గంలో ప్రయాణించే వారు ముక్కు మూసుకుని వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. దోమలు విపరీతంగా పెరిగి డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పిల్లలు బయట ఆడుకోవడానికి కూడా భయపడే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు.ఈ సమస్య ఒక్కరోజులో ఏర్పడింది కాదని, గత కొంతకాలంగా రహదారి క్రమంగా దెబ్బతింటున్నప్పటికీ సంబంధిత అధికారులు శాశ్వత మరమ్మతులపై దృష్టి సారించలేదని ఆరోపిస్తున్నారు. తాత్కాలికంగా గుంతలు పూడ్చినా, ఒక్క వర్షానికే మళ్లీ అదే పరిస్థితి నెలకొంటోందని, ప్రజాధనం వృథా అవుతోందని విమర్శిస్తున్నారు.

**ప్రజల అవస్థలు...!**

అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్, అగ్నిమాపక వాహనాలు సైతం ఈ రహదారిపై వేగంగా వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందని స్థానికులు చెబుతున్నారు. గర్భిణీలు, వృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారు ఆసుపత్రులకు చేరుకునే క్రమంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారుతోందని, ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనన్న భయంతో ప్రజలు ప్రయాణిస్తున్నారని తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులు, జీహెచ్ఎంసీ అధికారులు, సంబంధిత శాఖలు వెంటనే స్పందించి రహదారిని పూర్తిస్థాయిలో పునర్నిర్మించాలని, గుంతలను నాణ్యమైన విధానంలో పూడ్చి డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని, చెత్త తొలగింపుతో పాటు పారిశుధ్య చర్యలను ముమ్మరం చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన ఈ సమస్యను ఇకపై నిర్లక్ష్యం చేయకుండా శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

**చర్యలు తీసుకోవాలి..!**

ప్రజలకు సౌకర్యవంతమైన రహదారి కల్పించడం ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత. వేలాది మంది ఉపయోగించే ఈ ప్రధాన మార్గాన్ని వెంటనే అభివృద్ధి చేసి, ప్రజల ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం చూపాలని కాలనీవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.



# ప్రజల కోసం కేటాయించిన పార్కు స్థలాన్ని ఆక్రమణల నుంచి విముక్తి చేయాలి

**నార్సింగి మార్వా టౌన్‌షిప్‌లో ప్రజల ఆందోళన -- వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి**



**గండిపేట్,(క్రైమ్ మిర్రర్):** నార్సింగి మార్వా టౌన్‌షిప్‌లో ప్రజల అవసరాల కోసం కేటాయించిన పార్కు స్థలం ఆక్రమణకు గురవడం స్థానికుల్లో తీవ్ర ఆందోళనకు కారణమైంది. కాలనీలో నివసిస్తున్న చిన్నారులు, మహిళలు, వృద్ధులు ఉదయం, సాయంత్రం వాకింగ్ చేయడానికి, వ్యాయామం చేసేందుకు, పిల్లలు ఆడుకునేందుకు ఉద్దేశించిన పార్కు స్థలం కబ్జాకు గురికావడం వల్ల ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న నార్సింగి ప్రాంతంలో ఇప్పటికే బహిరంగ ప్రదేశాలు, పచ్చదనం క్రమంగా తగ్గిపోతున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని లేఅవుట్‌లో ప్రత్యేకంగా కేటాయించిన పార్కు స్థలాన్ని కూడా ఆక్రమించడం ప్రజా ప్రయోజనాలకు విరుద్ధమని వారు ఆరోపిస్తున్నారు. పార్కు లేకపోవడంతో చిన్నారులకు ఆట స్థలం లేకుండా పోయిందని, వృద్ధులు నడకకు వెళ్లే అవకాశం కోల్పోయారని, మహిళలు కూడా ఆరోగ్యకరమైన వాతావరణంలో సమయం గడపలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. స్థానికుల కథనం ప్రకారం.. ఈ సమస్యపై ఇప్పటికే సంబంధిత అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినప్పటికీ ఇప్పటివరకు స్పష్టమైన చర్యలు కనిపించలేదని వారు అంటున్నారు. ఆక్రమణలు కొనసాగడం వల్ల ప్రభుత్వ భూములు, ప్రజా అవసరాల కోసం కేటాయించిన స్థలాల రక్షణపై కూడా ప్రశ్నలు తలెత్తుతున్నాయని అభిప్రాయపడుతున్నారు.

**పార్కు స్థలాన్ని సర్వే చేయించాలి..!**

పార్కు స్థలాన్ని వెంటనే సర్వే చేసి ఆక్రమణలను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ప్రజల కోసం కేటాయించిన స్థలాన్ని పూర్తిగా ఆక్రమణల నుంచి విముక్తి చేసి శాశ్వత పార్కుగా అభివృద్ధి చేయాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు. అంతేకాకుండా పార్కులో మొక్కలు నాటి, వాకింగ్ ట్రాక్, పిల్లల ఆట పరికరాలు, కూర్చునేందుకు బెంచీలు, తగిన లైటింగ్ వంటి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

**పార్కును ప్రజలకు అందుబాటులోకి తేవాలి..**

ప్రజా అవసరాల కోసం కేటాయించిన ప్రతి అంగుళం భూమిని పరిరక్షించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొంటున్న స్థానికులు, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి పార్కు స్థలాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేస్తున్నారు. పార్కు స్థలం ఆక్రమణల నుంచి విముక్తి పొందితే కాలనీలో పచ్చదనం పెరగడంతో పాటు ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం కూడా లభిస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# పచ్చదనానికి సింగరేణి బాట

**కాసిపేట-2 గనిలో 2 వేల మొక్కల నాటింపు.. 1.80 లక్షల మొక్కలే లక్ష్యమన్న జీఎం రాధాకృష్ణ**





**మందమరి, జూలై 30 (క్రైమ్ మిర్రర్):** పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ సింగరేణి మందమర్రి ఏరియా పరిధిలోని కాసిపేట-2 గని ప్రాంగణంలో గురువారం మెగా ప్లాంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మంచిర్యాల జిల్లా అటవీ శాఖాధికారి రాహుల్ కిషన్ జాదవ్, మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గని పరిసరాల్లో 2 వేల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా డీఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్ మాట్లాడుతూ పచ్చదనమే భావితరాలకు అమూల్యమైన సంపద అని అన్నారు. వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. ఒక మొక్కను నాటడం అంటే ఒక ప్రాణాన్ని కాపాడినట్లేనని పేర్కొన్నారు. బొగ్గు ఉత్పత్తితో పాటు పర్యావరణ పరిరక్షణకు సింగరేణి సంస్థ ఇస్తున్న ప్రాధాన్యం అభినందనీయమన్నారు. మందమర్రి ఏరియా జీఎం ఎన్. రాధాకృష్ణ మాట్లాడుతూ ఈ ఏడాది సింగరేణి పరిధిలోని 38 హెక్టార్ల కాంపెన్సేటరీ అఫారెస్టేషన్ (సీఏ) భూములతో పాటు ఇతర ఖాళీ స్థలాల్లో మొత్తం 1.80 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ నిబంధనలకు అనుగుణంగా 19 ఓపెన్‌కాస్ట్ గనుల్లో పర్యావరణ పరిరక్షణ చర్యలను అమలు చేస్తున్నామని చెప్పారు. పర్యావరణాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పిలుపునిచ్చారు. అనంతరం డీఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్ కేకే ఓసీపీ పరిధిలోని కాంపెన్సేటరీ అఫారెస్టేషన్ భూములను పరిశీలించి చేపట్టిన మొక్కల పెంపకాన్ని సమీక్షించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏఎఫ్‌డీఓ విజయకుమార్, బెల్లంపల్లి ఎఫ్ఆర్ఓ పూర్ణచందర్, మంచిర్యాల ఏఎఫ్‌డీఓ సర్వేశ్వరరావు, ఎస్వో టు జీఎం జీఎల్ ప్రసాద్, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, కాసిపేట-2 గని మేనేజర్ బారపాటి రమేష్, కేకే ఏజెంట్ కాదిర్, శాంతిఖని ఏజెంట్ సంతోష్ కుమార్, ఏఐటీయూసీ ఫిట్ కార్యదర్శి గొల్ల శ్రీనివాస్, గని సంక్షేమ అధికారి భార్గవ్, మందమర్రి ఏరియా అధికారులు, ఉద్యోగులు,మహిళా కార్మికులు పాల్గొన్నారు.

## వర్షాల వేళ ప్రజలకు అండగా యంత్రాంగం: మంత్రి వివేక్ వెంకటస్వామి

**మందమర్రిలో మంత్రి గడ్డం వివేక్, కలెక్టర్ కుమార్ దీపక్ క్షేత్రస్థాయి పర్యటన**

**మందమర్రి, జూలై 30(క్రైమ్ మిర్రర్):** జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా పనిచేయాలని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాలు, గనులు, భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అధికారులను ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. గురువారం మందమర్రి మున్సిపల్ పరిధిలోని 19, 7 వార్డుల్లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, ఏసీపీ కిరణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ రాజలింగుతో కలిసి మంత్రి వర్షాల ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు. 19వ వార్డులో కామాఖ్య అమ్మవారి ఆలయానికి వెళ్లే మార్గంలో నీటి ప్రవాహాన్ని పరిశీలించగా, 7వ వార్డులో కూలిన ఇంటి గోడను పరిశీలించి బాధిత కుటుంబానికి పరిహారం అందించి ఇల్లు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. చెన్నూర్ నియోజకవర్గంలోని కొన్ని గ్రామాలకు వరదల కారణంగా రవాణా అంతరాయం ఏర్పడే పరిస్థితి ఉందని పేర్కొన్న మంత్రి, రహదారి అనుసంధాన పనులపై అటవీశాఖతో పాటు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. కోటపల్లి మండలం ఆల్గాం గ్రామంలో గోడ కూలిన ఘటనపై కూడా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. అటవీశాఖ అనుమతులకు సంబంధించిన ప్రతిపాదనలు పంపితే వాటి పరిష్కారానికి ప్రభుత్వం సహకరిస్తుందని తెలిపారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మందమర్రి మున్సిపల్ కార్యాలయంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ, భూభారతి, రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల పరిష్కార ప్రక్రియను సమీక్షించారు. ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్‌ను వేగవంతం చేయాలని, ఇంకా ఫారాలు సమర్పించని ఓటర్ల నుంచి బూత్ స్థాయి అధికారుల ద్వారా వాటిని సేకరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సాదా బైనమా, భూభారతి, రెవెన్యూ సదస్సులకు సంబంధించిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అలాగే మున్సిపల్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న పన్ను బకాయిల వసూళ్లను వేగవంతం చేయాలని సూచించారు. ఈ పర్యటనలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



